# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 7 నవంబరు 2024





## కాటమయ్య కిట్లతో.....

# గీత కార్మికులకు భరోసా

● శిక్షణతో పాటు ఉచితంగా కాటమయ్యకిట్ల పంపిణీ. ● కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట. ● బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే ● కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు ***కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ***





మిగతా 5లో

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు

## ప్రజలు సహకరించాలి : కలెక్టర్

● సమగ్రంగా సర్వే జరగాలి. ● సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ. ● జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ చేయించాలి : ***జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్***





మిగతా 5లో

# కేంద్రం విత్తన చట్టాన్ని సవరించాలి



● ప్రైవేటు కంపెనీల ఆదిపత్యం తగ్గించడానికి దానికి అనుగుణంగా రాష్ట్రస్థాయిలో విత్తన చట్టం రావాలి ● రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుంది : తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి

మిగతా 4లో

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



మిగతా 4లో

## రైతు సమస్యలపై బి ఆర్ ఎస్ ధర్నా

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



మిగతా 8లో

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు,

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదరపు కలెక్టర్



మిగతా 4లో

సూర్య
www.suryaa.com
గురువారం
7 నవంబరు 2024

# సిద్దిపేట 2 బి హెచ్ కె కాలనీలో ప్రమాద నివారణలపై అవగాహన



సిద్ధిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్: ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే బదులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్.బుధవారం సిద్ధిపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ రెండో వార్డులోని కేసీఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులకు రోడ్డు ప్రమాదాలు,రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు రాజీవ్ రహదారిపై నుండి దాటే క్రమంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున రోడ్డుకు ఇరువైపులా వాహనాలు వెళుతున్నాయా లేదో చూసుకొని మరీ రోడ్డు దాటాలన్నారు.రాంగ్ రూట్లో రాకుండా చూసుకోవాలని రాంగ్ రూట్లో రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉందని కావున ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్లో వాహనాలు నడపొద్దని సూచించారు.కొంతమంది రాంగ్ రూట్లో వస్తున్నారని రాంగ్ రూట్లో వచ్చే వారిపై మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిన్నదైనా పెద్దదైనా రోడ్డు ప్రమాదం చాలా మంది జీవితాలను విచ్ఛిన్నం చేస్తుందని వాహనదారులు,డాబా యజమానులు,వర్కర్లు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ మధ్యకాలంలో మానవ తప్పిదాలైన ఓవర్ స్పీడ్,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లు టూ టౌన్ ఎస్ఐ.వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరు చివరన ముదిరాజుగా నమోదు చేసుకోవాలి

సిద్ధిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్: ముదిరాజుల ఐక్యత తెలపడానికి ముదిరాజ్ లు తమ పేరు చివరన ముదిరాజ్ అనే గర్వంగా చెప్పుకోవాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు పిల్లి నర్సింలు అన్నారు. బుదవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కుల గణన సర్వేలో ముదిరాజ్ లలో వివిధ వర్గాలు ఉన్నా కూడా ముదిరాజ్ అని నమోదు చేయించుకోవాలని తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజుల సంఖ్య స్పష్టంగా తెలుస్తుందని అన్నారు.అలాగే ప్రతి ఒక్క ముదిరాజ్ ఎక్కడికి వెళ్లినా కూడా ముదిరాజ్ అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. ముదిరాజ్ లలో ఉండే మూతిరాజు,తెనుగ అనే పేర్లతో గతంలో పిలిచేవారని అలా కాకుండా ప్రతి ఒక్కరూ తమ పేరు చివర ముదిరాజ్ అని సర్వేలో నమోదు చేసుకున్నట్లైతే ముదిరాజ్ ల సంఖ్య కూడా అధికంగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో ఇంటికి వచ్చిన అధికారులతో వివరాలు వెల్లడిస్తూ తమ పేర్ల చివర ముదిరాజ్ అని నమోదు చేసుకోవాలని కోరారు.ఈ




కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్,నంగునూరు,సిద్ధిపేట అర్బన్,సిద్ధిపేట రూరల్ మండలాల అధ్యక్షులు పిల్లి నారాయణ,సిద్ధి రాములు,నర్సింలు,బైరి సాయిచరణ్ ముదిరాజ్,దుర్గం రాజు,వెంకటేష్,నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు సైబర్ క్రైమ్‌పై అవగాహనా కార్యక్రమం

సిద్ధిపేట(ఆర్ సి) మేజర్ న్యూస్: సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సిద్ధిపేట పట్టణ సీనియర్ సిటిజన్స్,రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు సిద్ధిపేట సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్.సిద్ధిపేట ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సీనియర్ సిటిజన్స్,విశ్రాంత ఉద్యోగులపై సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న అంశాలు ఫేక్ యు ఆర్ ఎల్ స్కాం,డిజిటల్ అరెస్ట్, ఇంప్రెషన్మెంట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ తెలియని వ్యక్తులకి బ్యాంక్ అకౌంటు వివరాలు పంచుకోవడం వల్ల జరిగే నేరాలు,లోన్ యాప్స్ పైన జరిగే నేరాలు,డిజిటల్ అరెస్ట్ పైన జరిగే నేరాలపై వివరించి చెప్పారు.ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగరూకత దివస్ లో బాగంగా ఈ నెల ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కోసం ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.సీనియర్ సిటిజన్స్ సైబర్ నేరాల గురించి అడిగిన అంశాలను నివృత్తి చేస్తూనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్




1930పై అవగాహన కల్పించారు.సైబర్ క్రైమ్ జరిగి డబ్బులు కోల్పోయిన వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎంత తక్కువ సమయంలో ఫిర్యాదు చేస్తే అంత ఖచ్చితంగా డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఏకలవ్య వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లయ్యకు సన్మానం

సిద్ధిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఏకలవ్య ఎరుకల వెల్ఫేర్ సంఘం సిద్ధిపేట అధ్యక్షులు కెమ్మసారం రాజేష్ ఖన్నా అన్నారు.సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ఏకలవ్య సంక్షేమ భవనంలో గౌరవ అధ్యక్షులు కెమ్మసారం పోచయ్య,మురళి, ఎల్లయ్య,దుర్గయ్యలతో కలిసి ఇటీవల టిజిఎస్ ఆర్టిసి డ్రైవర్ గా పదవి విరమణ పొందిన కెమ్మ సారం ఎల్లయ్య,రాజమణి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థకు సుదీ-ర్ఘకాలంగా ఉత్తమ సేవలందించిన వ్యక్తి ఎల్లయ్య అని ఎల్లయ్య ఉద్యోగం సాధించినప్పుడు ఎన్నో ఒడిదుడుకులకు గురయ్యారని, వాటన్నిటిని ఆయన ఎదుర్కొని అంకిత భావంతో బాధ్యతగా ముప్పై సంవత్సరాలు నిర్విరామంగా సంస్థకు సేవలందించి ఐదు సార్లు ఉత్తమ డ్రైవర్ గా అవార్డులు అందుకొని అందరి మన్ననలు పొందారని ఎల్లయ్య సేవలను కొనియాడారు.అటువంటి వ్యక్తికి పదవి విరమణ సందర్భంగా ఆయనకు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు.ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని



కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల వెల్ఫేర్ సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు,ప్రధాన కార్యదర్శి కెమ్మసారం నాగరాజు, కోశాధికారి నర్సింలు,కార్యవర్గ సభ్యులు ముత్తయ్య,రాజు,నవీన్, ముఖ్య సలహాదారులు సంతోష్ కుమార్,సభ్యులు శ్రవణ్ కుమార్, కూరాకుల చంద్రం,పోచయ్య, పెంటయ్య,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చట్ పూజలకు మాజీ జెడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి చెరుకు గడలు పంపిణీ



జిన్నారం మేజర్ న్యూస్:చట్ పూజలను ఘనంగా జరుపుకోవాలని మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి అన్నారం. బుధవారం మున్సిపాలిటీలోని ఒడిస్సా, బీహార్ రాష్ట్రాలకు చెందిన మహిళలకు చట్ పూజల నిమిత్తం చెరుకు గడలను మూడో వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ రెడ్డితో కలిసి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో చట్ పూజలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లక్ష్మీ నాయుడు, నాయకులు విజయ్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కులగణన సర్వే : తహసీల్దార్ నరేశ్



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: కులగణన ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తాహసిల్దార్ నరేష్ బుధవారం అన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేట్స్ పనితీరును పరిశీలించిన తహసీల్దార్ రేగోడు, కొత్వాల్ పల్లి, గ్రామాలలో సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్స్ పనితీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 6688 ఇళ్ళ వివరాలు "సేకరించడానికి 49 బ్లాకులుగా విభజించి 49 మంది ఎన్యూమరేట్స్ వివరాలు సేకరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫేరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు
## గజ్వేల్ సిఐ ,బి సైదా



గజ్వేల్ మేజర్ న్యూస్ : బుధవారం గజ్వేల్ సిఐ బి సైదా మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ బి సైదా మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై పోచయ్య



రేగోడు మేజర్ న్యూస్: మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం రేగోడులో ఎస్సై పోచయ్య సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరస్తుల పట్ల ప్రజలకు జాగ్రత్తగా ఉండేందుకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు చెప్పకూడదని ఆన్లైన్ లో మోసాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్లపై రైతులు వరి ధాన్యం ఆరబెట్టవద్దని ఎస్సై సూచించారు.

# దుబ్బాక మండల సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## సీపీఎం పార్టి మండల 4వ మహసభను జయప్రదం చేయండి




సిద్ధిపేట జిల్లా దుబ్బాక పార్టి కార్యాలయంలో ముఖ్యకార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ సిపిఐ(ఎం) దుబ్బాక మండల 4వ మహాసభ నవంబర్ 7వ తేదీ గురువారం రోజున దుబ్బాక మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామనీ తెలిపారు. సిపిఎం పార్టీ మహాసభలను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలో ముఖ్యంగా గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో దుబ్బాక ప్రాంతంలో ప్రజా సమస్యలాపైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి మాత్రమే ఉన్నదని గుర్తు చేశారు. కార్మికులు, రైతులు, వృత్తిదారులు ప్రజా సమస్యలను అనేక రూపాల్లో ప్రభుత్వము అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేసే వరకు ప్రభుత్వాలపైన వత్తిడి తెచ్చామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలపై ప్రజలందరినీ సన్నద్ధం చేస్తూ చైతన్య పరుస్తూ పోరాటాలకు సిద్ధం చేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని తెలిపారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలపైన, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లాంటి నిర్మాణ కార్యక్రమాల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అధికారులు, ప్రభుత్వం దృష్టికి నిరసన రూపంగా తీసుకెళ్లి కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి అనేక సమస్యల పైన అనునిత్యం పోరాడుతున్న సిపిఎం పార్టీ దుబ్బాక మండల 4వ మహాసభలలో ఈ ప్రాంత ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని సహకారాలు అందించి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సింగిరెడ్డి. నవీన, ఎండి సాదిక్, కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, ఎండి సాజిద్, జి. లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థికి రూ.60 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం

**- విజయవంతంగా కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు - రూ.51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్ కు ఎంపికైన ఇద్దరు గీతం విద్యార్థులు**



పటాన్ చెరు మేజర్ న్యూస్...గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకాలలో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యంతో విశేష విజయాలను ప్రదర్శిస్తూ, 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాలలో మరోసారి తన సత్తా చాటింది. ఆకట్టుకునే అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం రూ. 60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ. 51 లక్షల గరిష్ఠ వార్షిక వేతనానికి ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్ లో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకుని, రూ. 60 లక్షల వార్షిక వేతనాన్ని పొందనుంది. అంతేగాక, తన తోటి విద్యార్థిని కొర్రపాటి సమీనాతో కలిసి మైక్రోసాఫ్ట్ లో రూ. 51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఎంపికైంది. ఈ ప్లేస్ మెంట్ సీజన్ లో గీతం విద్యార్థుల విజయం వారి కృషిని మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాలలో కూడా గీతం విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ. 22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా, పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ. 15.48 లక్షలు, డెలివరూ ముగ్గురుకి రూ. 12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ. 10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ. 9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ. 8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ. 8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ. 8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ. 7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ. 8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ. 7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ. 7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ. 5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ. 5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ. 4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ. 4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ. 4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్ మెంట్ సీజన్ పై స్పందిస్తూ, 'ఈ ఏడాది మా ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉంది. మా విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను, పరిశ్రమ అవసరాలను తీర్చడానికి సంసిద్ధతను నిరంతరం ప్రదర్శిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన ప్రాంగణ నియామకాల గణాంకాలు విద్యా నైపుణ్యం (అకడమిక్ ఎక్సలెన్స్) పట్ల గీతం అంకితభావాన్ని, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ లో విజయవంతమైన కెరీర్ కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో దాని నిబద్ధతను చాటి చెబుతున్నాయి.

# అక్రమ రవాణా రేషన్ బియ్యం పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ పోలీసులు



చేర్యాల మేజర్ న్యూస్ : అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం 10 క్వింటాళ్ల పి డి ఎస్ రైస్) పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ చేర్యాల పోలీసులు . చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో మోతే నరేష్, ఎల్లా దాస్ నగర్ వేచరేణి, మండలం చేర్యాల, ఆటో నెంబర్ టి ఎస్ 36టి -0667 ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు చేర్యాల పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## జాతీయ రహదారిపై కారు ఢీకొని జింక మృతి

### పరిశీలించిన అటవీశాఖ అధికారులు



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: కారు ఢీకొని జింక మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధి చెర్లఅంకిరెడ్డి స్టేజి సమీపం కరీంనగర్ జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం చౌడారం అడవిలో నుండి జింక జాతీయ రహదారి వైపు రావడంతో కారు జింకను ఢీకొంది. దీంతో జింక రోడ్డు పక్కన పడి చనిపోయింది. సంఘటనా స్థలానికి అటవీ శాఖ అధికారి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజవ్వ చేరుకొని జింకను పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట పశు వైద్య ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చేర్యాల/మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ సమజాత అన్నారు. చేర్యాల మండలంలోని అడవి గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం

## బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి అన్నారు. బుధవారం జిన్నారం మండలం కొడకంచి గ్రామానికి చెందిన యువకుడు నవీన్ గౌడ్ ఏర్పాటుచేసిన వ్యాపార సంస్థను కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వయంకృషితో ముందడుగు వేస్తూ ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమన్నారు. యువత తలుచుకుంటే అన్ని సాధ్యమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చంద్రారెడ్డి'ని, స్థానిక నాయకులని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటగౌడ్(మాజీ సర్పంచ్), వడ్డె కృష్ణ,(జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), రమేష్, రాజు, నాగరాజు, ప్రభాకర్, అభిలాష్,(తాజా మాజీ ఉప సర్పంచ్), నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కేంద్రం విత్తన చట్టాన్ని సవరించాలి

● ప్రైవేటు కంపెనీల ఆదిపత్యం తగ్గించడానికి దానికి అనుగుణంగా రాష్ట్రస్థాయిలో విత్తన చట్టం రావాలి ● రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుంది : *తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి*






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...కేంద్రం విత్తన చట్టంలో మార్పులు తీసుకురావాలి ప్రైవేట్ కంపెనీల ఆదిపత్యం తగ్గించడానికి రాష్ట్రంలో విత్తన చట్టం రావాలి తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారుబుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. విస్తరణ అధికారులతో స్థానికంగా రైతులు వ్యవసాయానికి వాడుతున్న వివిధ రకాల విత్తనాలు దిగుబడులు నష్టపోయిన రైతుల వివరాలు రానున్న కాలంలో సాగులో ఏ విత్తనాలను వినియోగించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారో.. తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు కాపాడేందుకే విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుంది రాబోయే ఖరీఫ్ సీజన్ లో సబ్సిడీ విత్తనాలు అందించే చర్యలు చేపడతామని రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల కొత్త కొత్త ఆకర్షణీయ ప్యాకెట్లతో మోసపూరిత మాటలతో మోసపోకుండా తమ ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు ఇచ్చేందుకు ప్రయత్నంచేస్తున్నామన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ అందించే విత్తనాలు వాడాలన్నారు.నాణ్యతలేని విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు చేపడుతాం సొసైటీ లు, ఆగ్రోస్ ల ద్వారా విత్తనాలు విక్రయిస్తాం,మారుతున్నా కాలానికి అనుగుణంగా విత్తనాలను తయారు చేస్తాం అని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకంటే ముందు ఏపీ సీడ్ ఉంటే గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను విస్మరించిందని, రైతులకు సేవ చేసేందుకు ప్రభుత్వం ముందుంది ప్రయివేట్ కంపెనీలకు రైతు ప్రయోజనం ఉండదని.. కేవలం లాభాల కోసమే పనిచేస్తారని చెప్పారు విత్తన చట్టం మార్పు తెస్తామని. ప్రస్తుతం ఉన్న చట్టం రైతంగానికి వ్యతిరేకంగా ఉంది కేంద్రం రైతుకు ఉపయోగ పడే చట్టం తేవాలి రైతుకు పంట నష్టం జరిగినప్పుడు సాయం చేసే చట్టం తేవాలి అన్నారు.గతంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఆ ప్రభుత్వంలోని సీడ్స్ కార్పొరేషన్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలియజేశారు.మంచి దిగుబడి ఇచ్చే అన్ని రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను తమ కార్పొరేషన్ ద్వారానే అందించడానికి శతవిధాల కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇందుకు గాను సహకార సంఘాల చైర్మన్ లు, అధికారులు విశేష కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు మెదక్ గోవింద్, సంగారెడ్డి శివప్రసాద్, సిద్దిపేట రాధిక డి సి వో లు, మెదక్ కరుణ, సంగారెడ్డి కిరణ్ కుమార్, సిద్దిపేట నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్లు హనుమంత్ రెడ్డి అనంతరెడ్డి తెలంగాణ విత్తన అభివృద్ధి కార్పొరేషన్ మేనేజర్లు సంధ్య, రాజు కోటిలింగం, రైతు సంఘ నాయకులు ప్రభాకర్ రెడ్డి,మరియు ఏడీఏలు పిఎసిఎస్ చైర్మన్లు, ఆగ్రో రైతు సేవ కేంద్రం డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**- ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం.- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రజల కుల,ఆర్థిక, ఉపాధి,రాజకీయ స్థితిగతులపై అంచనా. - దేశానికి రోల్ మోడల్ బీసీ కులగణన. - సర్వే తో బీసీ లకు సామాజిక న్యాయం. - ఆర్థిక స్థితిగతుల సేకరణతో ఉపాధి అవకాశాలు ఉద్యోగుల కల్పనకు రూట్ క్లియర్.. - నీలం మధు ముదిరాజ్.. - అట్టహాసంగా చిట్కుల్ గ్రామంలో ప్రారంభమైన కుల సర్వే కార్యక్రమం.. - కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ కళాకారులచే మంత్రికి ఘన స్వాగతం.. -ఆకటుకున్న డప్పు,డోలు,బోనాల కళాకారుల నృత్యాలు.**



పటాన్ చెరు మేజర్ న్యూస్...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే–బీసీ కులగణన దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల్ చిట్కుల్ గ్రామంలో మొదలైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ముందుగా చిట్కుల్లోని చాకలి ఐలమ్మ విగ్రహనికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సర్వే తో కులాల వారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్లను పెంచడానికి బీసీ కులగణన దోహదపడుతుందన్నారు. బీసీ కులగణనతో బీసీలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సర్వే ఆర్థిక స్థితిగతుల అంచనాతో ఆయా వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. బ్రిటిష్ కాలంలో 1931 వ సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టామని వివరించారు. బీసీలకు అన్ని రకాల ప్రాధాన్యత పెంచే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలయ్యేలా సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈ సర్వే నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 85 వేలకు మంది పైగా ఎమ్యునరేటర్లను నియమించామని ఒక్కొక్క ఎమ్యునరేటర్ 150 కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారన్నారు. ఒక్కొక్క కుటుంబ సర్వే పూర్తి చేయడానికి అరగంటకు పైగా సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు ఎమ్యూనరేటర్లకు పూర్తిగా సహకరించి తమ సమగ్ర వివరాలను అందించాలని కోరారు. మన కుటుంబాల ఆర్థిక స్థితిగతుల వివరాల్ని ప్రభుత్వానికి అందజేసేందుకు కష్టపడుతున్న సిబ్బందికి కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణన దేశానికే రోల్ మోడల్ అని కొనియాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో బీసీ కులాల లెక్క తేలడంతో పాటు బీసీ వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లలో అవకాశాలు పెరుగుతాయి అన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులపై అంచనాకు వచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడానికి వీలు పడుతుందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల లెక్క తేలడంతో పాటు వారికి ఆయా కులవృత్తుల్లో ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సులువవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంత్రి కొండా సురేఖ లాచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఫీఓ శ్రీధర్ రావు,పటాన్ చెరు తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి,ఎంపీవో హరి శంకర్ గౌడ్, చిట్కుల్ ఈఓ కవితతో పాటు జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదరపు కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతులకు నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది ఆదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. బుధవారం చిల్పిచేడ్ మండలంలో చండూరు గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 2500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు ప్రక్రియ సవ్యంగా జరగాలని, సరైన తేమ శాతం తోనే కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లయితే మద్దతు ధర లభ్యం అవుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను

**పరిశీలించిన తాసిల్దార్ ఎంపీడీవో**



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు గ్రామాలలో బుధవారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పేట మండల తాసిల్దార్ గ్రేసి బాయ్.. ఎంపీడీవో రఫిక్. ఉన్నిసా తదితర అధికారులు పరిశీలించారు.. ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో సంబంధిత అధికారులు కుటుంబ యజమానుల పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు ఇంటింటికి సమగ్ర సర్వే స్టిక్కర్లను అంటించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శరణప్ప.. పంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు

**సమస్యలను నివృత్తికి కంట్రోల్ రూమ్ ప్రారంభం - 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్ నెంబర్ 9281103685 : అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... వానాకాలం (ఖరీఫ్)2024- 25 వరి ధాన్యం కొనుగోలు మరియు పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నాడు కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సమ–ర్థవంతంగా నిర్వహించడానికి కొనుగోలు సమస్యలు ఎక్కడైనా ఏర్పడిన పక్షంలో కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసినట్లయితే కంట్రోల్ రూమ్ లో రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని వెంటనే సమస్య నివృత్తి చేసి రైతులకు కొనుగోలు ఇబ్బంది లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని సిబ్బంది విధుల్లో ఉంటారని రైతులు ఎటువంటి సమస్యలు ఉన్న తెలుపవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై హరికృష్ణ డి సి ఎస్ ఓ సురేష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు భరోసా

**● శిక్షణతో పాటు ఉచితంగా కాటమయ్యకిట్ల పంపిణీ. ● కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట.**
**● బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే ● కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు**
***కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ***



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : కుల వృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ పరిధిలో లి60లి కాటమయ్య కిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. లిఈ కార్యక్రమానికి టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి హాజరయ్యారు.లి ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటిది ఇంకా ముందు జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెనుక బడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ తెలిపారు.ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయి అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కుటుంబ సర్వే వల్ల రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి ప్రభుత్వానికి తెలుస్తుందని దానికి అనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమం కోసం బతకాలు చేపట్టి వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయునట్లు తెలిపారు. అత్యంత పురాతన వృత్తి ఆయన గీత కార్మిక వృత్తిని ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలి అన్నారు.గీత వృత్తిలో చెట్లపైనుండి పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందారని అలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ఉండటం కోసం ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ ల తరపున గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మిక సహకార సంఘాలు గీత కార్మిక సంఘాలు ద్వారా ఈత కళ్ళు, నీరా, తాటికల్లు అమ్ముతూ సుమారు 3500 గీత కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారి కుటుంబాలను వెలుగుల నింపడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు.



గత పది సంవత్సరాలలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడి సుమారు 750 మంది వరకు చనిపోయినట్లు అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కాటమయ్యకిట్లు ఉపయోగపడతాయన్నారు. అంతరించిపోతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరా విక్రయ కేంద్రాలను ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిరా విక్రయం కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,జిల్లా వెనకబడిన తరగతుల అధికారి జగదీష్, జిల్లా ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ నవీన్ చంద్, జిల్లా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి : కలెక్టర్

**● సమగ్రంగా సర్వే జరగాలి. ● సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ. ● జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ చేయించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా... టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు . జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా...ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి



ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విటల్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన
### ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణ పరిధిలోని మర్వడిగల్లి మరియు అంత్వర్ గ్రామం లో బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగానణన (సమగ్ర కుటుంబ సర్వే) ను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్.పి సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్ లు వివేకానంద రాజేష్ మాజిద్ హన్మ%శీ%డ్లు రామ కృష్ణ సంగమేశ్ పాటిల్ షారుఖ్ ఖాన్ మరియు సమగ్ర కుటుంబ సర్వే ఆదికరులు తదితరులు పాల్గొన్నారు..

## జై భవాని డైరీ ఫామ్ నీ ప్రారంభించిన
### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మానుర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం మాణిక్ రావు నూతనంగా ఏర్పాటుచేసిన జై భవాని డైరీ ఫామ్ నీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అనంతరం నగర్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు వారికి శాలు ఒక సన్మానించిన మాణిక్ రావు ఈ కార్యక్రమంలో వారి వెంట చందర్ రావు వెంకట్ నాయక్ నారాయణ్ రావు భారత్, కాశీనాథ్,మోహన్,ఆకాశ్ పాటిల్,సుధాకర్ పాటిల్,డవిడ్,అనిల్,తదితరులు పాల్గొన్నారు

## చౌక ధరలకు ఆర్టీసీ అద్దె బస్సులు
### : డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పెండ్లిలు, శుభకార్యాల సీజన్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.శుభ కార్యాల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్, డీలక్స్ అన్ని రకాల అద్దె బస్సులపై మేనేజింగ్ డైరెక్టర్ భారీగా తగ్గిస్తూ,ప్రైవేటు వాహనాల కంటే తక్కువ ధరకే సంస్థ అద్దె బస్సులు ఇస్తుందన్నారు.శుభ కార్యాలకు పెళ్లిళ్లకు ఆర్టీసీ అద్దె బస్సులు సుశిక్షులైన డ్రైవర్లచే నడపించబడుతాయని అన్నారు.అద్దె బస్సులు వినియోగించుకొని ఆర్టీసీని ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు వరం

### : సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు వరం లాంటిదని..ప్రభుత్వం నుంచి ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. చిన్నకోడూరు మండలంలో భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకోని వారు చాలా మంది ఉన్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కనిండని పరిస్థితుల్లో ప్రమాదపుటంచుల్లో పనిచేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికులు తప్పని సరిగా లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తాపీ మేస్త్రి, పెయింటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, వెల్డింగ్ ఇలా 14 రంగాల భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు పొందొచ్చన్నారు. భవన నిర్మాణ కార్మికుల వయసు 18 నుంచి 60 ఏళ్లలోపు ఉండాలని,ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్కు, పని వివరాలను సంబంధిత ఫారంలో నింపి మీసేవ ద్వారా సమర్పించాలన్నారు. రుసుము రూ. 110 చెల్లించి.. ఫారం ను జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో అందించాలన్నారు.లేబర్ కార్డు పొందిన కార్మికులకు ప్రభుత్వం ప్రసూతి సాయం కోసం రూ.30 వేలు, వివాహ కానుకగా రూ. 30 వేలు అందిస్తారన్నారు. సాధారణ మరణం పొందిన ఆ కుటుంబానికి రూ. 1.30 లక్షలు, ప్రమాదంలో మృతి చెందితే రూ. 6.30 లక్షలు, దహన సంస్కారాలకు రూ. 30 వేలు, ప్రమాదంలో వైకల్యం ఏర్పడితే గరిష్టంగా రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొంది ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో జయ చంద్రారెడ్డి

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు - ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దకే వరి ధాన్యాన్ని తీసుకురావాలి

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని వారి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఐకెపి సెంటర్లను, మరియు తూప్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెంటర్లను పరిశీలించారు, బుధవారం తూప్రాన్ మున్సిపాలిటీ ఆర్డీవో జై చంద్రారెడ్డి రావెల్లి గ్రామంలో వరి ధాన్యాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా రైతు కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసింది కాబట్టి రైతులు దళారులను నమ్మవద్దని కష్టపడి పండించిన పంటని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కొనుగోలు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు, మండలంలోని వెంకటరత్నాపూర్, ఇస్లాంపూర్, దాతర్ పల్లి, వెంకటయ్య పల్లి గ్రామాల్లో వరి కొనుగోలు ప్రారంభమయ్యాయి, మిగతా గ్రామాలలో కూడా త్వరలోనే కొనుగోలు కేంద్రాల ప్రారంభమైతాయని రైతులు అధర్యపడవద్దని ఆయన



తెలిపారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ మేజర్ న్యూస్ : గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వాటిని నిర్వీర్యం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనల వల్ల పిల్లల్ని చదివించాలంటేనే భయపడే పరిస్థితులు గురుకులాల్లో నెలకొన్నాయని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ వర్గాల్లో ఉన్న పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాలన్నీటిని సమస్యల కూపంలోకి నెడుతూ వాటిని పర్యవేక్షించే దిక్కు లేక నిర్వీర్యం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. కెసిఆర్ హయాంలో గురుకుల విద్యార్థుల్ని ఎవరెస్టు ఎక్కిస్తే ఇవాళ ఎలుకలు కరిచే పరిస్థితికి గురుకులాల్ని దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఒక్కో విద్యార్థి మీద 1,20,000 ఖర్చు చేస్తూ కార్పొరేట్ స్థాయి విద్యనందించి వాళ్లను ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తే నేడు గురుకుల విద్యార్థులకు సరైన ఆహారం అందక ఆసుపత్రి పాలయ్యే దుస్థితికి తీసుకువచ్చారని తెలిపారు. వరుసగా గురుకులాల్లో పాముకాటు, కరెంట్ షాక్ లు, ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే గురుకులాల్లో హెల్త్ సూపర్వైజర్లను నియమించడంతోపాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి పౌష్టికాహారం కల్తీ లేకుండా పిల్లలకు అందించాలని కోరారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ నిర్లక్ష్య వైఖరి వల్ల గురుకుల విద్య మీదనే కుట్ర చేస్తుందనే అనుమానం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రపంచ స్థాయి గురుకులాలని చెబుతూనే మరోవైపు ఉన్న గురుకులాల్ని నిర్వీర్యం చేయడం దుర్మార్గమని, గురుకులాల్లో చదువుతున్నది పేద దళిత బడుగు బలహీన వర్గాల పిల్లలేనని వారి సంక్షేమాన్ని చూసే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పదేపదే గురుకులాల్లో వరస సంఘటనలు జరుగుతున్న విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి గురుకులాల్లో జరుగుతున్న సంఘటన మీద సమీక్షించి వారికి కావలసిన అన్ని వసతుల్ని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాదా ను శ్రీనివాస్ హె చ్చరించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డిఓ

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ కుల్చారంలోని ఇటీవల కోసిన వరి ధాన్యాన్ని కుప్పలుగా పోసి ఉంచిన వరి ధాన్యాన్ని చూసి అక్కడ ఉన్న సొసైటీ సిబ్బందితో రైతులతో మాట్లాడి తొందరగా మరి కాంటలకు ఎక్కించాలని వారికి సంబంధించిన మాచర్ చూసుకోవాలని ప్రతి ఒక్క రైతు సంబంధించిన సీరియల్ ని పాటించాలని వరి లారీలకు తొందరగా ఎక్కించి కొనుగోలు కేంద్రాల నుంచి తరలించాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మైపాల్.ఎమ్మార్వో గఫర్ మియా. సివిల్ సప్లై డిటి



ప్రణతి ఆర్ ఐ ప్రభాకర్. కొల్చారం సొసైటీ సిబ్బంది బిట్ల నరసింహులు రైతులు పాల్గొన్నారు

# మల్కాపూర్ లో ఉచిత పశు వైద్య శిబిరం

### మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో బుధవారం పశువులకు ఉచితంగా గాలి కొట్టు వ్యాధి రాకుండా టీకాలు ఇవ్వడం జరిగిందని పశువైద్యం డాక్టర్ లక్ష్మి తెలిపారు, పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో. ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు, జరిగింది . వివిధ గర్భకోశ వ్యాధులను లను గుర్తించి చికిత్స చెయ్యడం సుమారుగా 60 పైగా ఆవులలో 30 కి పైగా నల్ల పశువులలో చికిత్స చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగాపశువుల లో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు ఊచి తం గా వేయడం జరిగింది. ఈ. కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, డాక్టర్ జి లక్ష్మి, పశువైద్యాధికారి, తూప్రాన్ పశు వైద్యశాల, సత్యనారాయణ, గోపాలమిత్ర పర్యవేక్షకుడు, పశు వైద్య సిబ్బంది,కృష్ణ కుమార్, జూనియర్ వైద్య అధికారి, లింగమూర్తి పశు వైద్య సహాయకుడు,గోపాలమిత్ర అశోక్ శేఖర్ , సిబ్బంది జహీదా, కృష్ణ, సత్యనారాయణ ,నిస్సార్ , పాలుగొన్నారు.

## శ్రీ లలితా దేవి వైభవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుర్గా భవాని ఆలయంలో మరియు మా ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ లలితాదేవి వైభవ మహోత్సవములో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకొని అమ్మ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ సాయి సెట్ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోనీ సీర్గపూర్ మండల్ చిమల్ పాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి మహారాజ్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట చీమల్ పాడ్ గ్రామ పెద్దలు మరియు య-ువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చెరుకు గడలు పంపిణీ చేసిన

### కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఒడిస్సా,బీహార్ రాష్ట్రాలకు ప్రజలకు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి చట్ పూజల నేపథ్యంలో చెరుకు గడలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న మతాల ఆచారాల సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. చట్ పూజలు విజయవంతంగా జరుపుకునేందుకు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు. స్థానిక పోచమ్మ బస్తీలోని దుర్గామాత ఆలయంలో ఆయా రాష్ట్రాల మహిళలకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చెరుకు గడలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దుర్గామాత మందిరం వైస్ చైర్మన్ దినానద్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి రైతుల బాధలు పట్టవా

**-ధాన్యం మొత్తం దళార్లపాలయ్యింది**
**- దాదాపు 30 శాతం ధాన్యాన్ని దళారులకు అమ్మిన రైతులు**
**- రైతులను నిండా ముంచుతున్న రేవంత్ ప్రభుత్వం**
**- రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్ సీఎం రేవంత్ రెడ్డి కి రైతుల బాధలు పట్టవా అని వరి కోతలై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యాన్ని కొనకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన వడ్లను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి క్వింటాల్కు 500 బోనస్ తో వడ్లను ఉంటామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక సన్న వడ్లను మాత్రమే కొంటామని చెప్పడంతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులు వరి కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఐకెపి పిఎసిఎస్ సెంటర్లకు ఇంతవరకు రైస్ మిల్లర్లను కేటాయించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కష్టపడి పండించిన పంటను కోతులు పందుల భారీ నుండి కాపాడుకునేందుకు రైతులు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. అకాల వర్షాలకు పంట ఎక్కడ తడిసిపోతుందోనని భయంతో మద్దతు ధర 2300 ఉన్నప్పటికీ 1800, 1900 లకే క్వింటాల్ వదలను దళారులకు అమ్ముకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అంటేనే అయితే తిట్లు లేకపోతే ఒట్లు అని ఆయన తిట్టని మనిషి, ఒట్టు వేయని దేవుడు లేదని అన్నారు. రైతు రాజ్యం తీసుకువస్తానని చెప్పి ఇప్పటివరకు వానకాలం, యాసంగి పంటలకు రైతుబంధు ఇవ్వలేదని రైతు రుణమాఫీనే సగం మందికి మాత్రమే చేసి చేతులు దులుపుకున్నాడని విమర్శించారు. బోనస్ పేరుతో భోగస్ మాటలు మాట్లాడి సిద్దిపేట జిల్లాలో కనీసం ఒక కిలో సన్న వడ్లను కూడా ఇంతవరకు కొనుగోలు చేయలేదని అన్నారు. తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని 7000 కింటాలుకు అమ్ముకోవాల్సిన పత్తిని 5000 వేలకి దళారులకు అనుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డిది రైతు ప్రభుత్వం కాదని, రాబందుల ప్రభుత్వమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటున్నారని 48 గంటల్లో వడ్లను కొని ఆ పైసలు రైతుల అకౌంట్లో జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ, మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, మాజీ ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, మాజీ సర్పంచ్ ఎర్వ రమేష్, భిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం

**- జిల్లాలో 4 లక్షలకు పైగా ఇండ్లు**
**- జోగిపేటలో కులగణనను ప్రారంభించిన మంత్రి దామోదర్.**



అందోల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించేందుకు, దేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేను చేపడుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం జోగిపేటలో కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 17,18,19 వార్డుల్లో పర్యటించిన మంత్రి కులగణనకు సంబంధించిన స్టిక్కర్లను ఇండ్లకు అతికించి, కుటుంబ సభ్యులకు సమగ్ర సర్వే ప్రాముఖ్యతను, అవశ్యకతను వివరించారు. సమగ్ర సర్వేను చేపడుతున్న అధికారులకు కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలను తెలియజేయాలని, వివరాలను గొప్యంగాఉంచుతామన్నారు. బ్రిటిష్ కాలంలో 1881లో కుల గణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 56 అంశాలు ఉండగా, వాటిలో ముఖ్యంగా సామాజీక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాలు, ఉప కులాలకు సంబంధించిన ఇతరత్రా వివరాలను సేకరిస్తుందన్నారు. సమాజంలో ఏ వర్గం వారు ఏ స్థాయిలో ఉన్నారన్న విషయం తెలుస్తుందన్నారు. ఈ వివరాల ఆధారంగా రాబోవు రోజుల్లో ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టేందుకు వీలుంటుందన్నారు. దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువబోతున్నామన్నారు. జిల్లాలో 26 మండలాల్లో 4 లక్షలకు పైగా కుటుంబాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో 2.50 లక్షలు, అర్బన్ పరిధిలో 1.65 లక్షల కుటుంబాలు ఉన్నాయని, 150 కుటుంబాలకు ఒక ఎన్యుమేటర్ను నియమించామన్నారు. నెలలోపు ఈ సర్వేను పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ అదనపు కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, డీసీసీబీ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎం.జగన్మోహన్రెడ్డి, మండల ప్రత్యేకాధికారి గీతా, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ డేవిడ్, కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, డి.శివశంకర్, నాని నాగరాజు , హరికృష్ణాగౌడ్, దుర్గేష్, చందర్ నాయక్, ఎంపీడీవో రాజేష్, ఎంపీవో అశోక్, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్గౌడ్, శరత్బాబు, మాజీ వార్డు మెంబర్లు పి.ప్రవీణ్కుమార్, సీహెచ్.శివకుమార్, నాయకులు రామకృష్ణ, మధు, రాజశేఖర్, సతీష్, రవి, శ్రీనివాస్, రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తా :పిఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల శ్రేయ-స్సు కోసం కృషి చేయనున్నట్లు పిఆర్టీయు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మెదక్లో నిర్వహించిన ఉపాధ్యాయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... 25 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల విఆర్ఎస్ తీసుకోవడం జరిగిందన్నారు. తాను పనిచేసిన పాఠశాలలతో పాటు ఇతర పాఠశాలలో సైతం విఎంఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుమారు 500 పాఠశాలలో వివిధ విద్యా సంబంధిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం కొన్ని పాఠశాలలకు పరిమితం కాకుండా మరిన్ని సేవలు చేయడానికి తన ఉపాధ్యాయ వృత్తికి త్యాగం చేశాను. 13 జిల్లాల్లో తన సేవలు అందించాలనే ధ్యేయంతో పిఆర్టియు అభ్యర్థిగా తనను ప్రకటించిందని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చదివే బీద, బడుగు, బలహీన వర్గాల కోసం తాను పనిచేస్తానని ప్రకటించారు. 13 జిల్లాలో కమిటీలు వేసి పనులు చేయిస్తానని, ఒక అజెండాతో ముందుకు వెళతానన్నారు. తాను మెదక్ డైట్లోనే శిక్షణ పూర్తి



చేసినట్లు వంగా మహేందర్ రెడ్డి తెలిపారు. మెదక్ తో మంచి అనుబంధం ఉందన్నారు. మెదక్లో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం, డైట్ లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ రఘుతం రెడ్డితో పాటు మరికొన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్య నాయక్, అసోసిఎట్ అద్యక్షులు, ఎల్. మల్లారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డీ, తాళ్ళ శ్రీనివాస్, ఇమ్మడి సంతోష్ కుమార్ తదితరులున్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దూ

పాపన్నపేట మేజర్ న్యూస్: రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన యూసుఫ్ పేట వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట



ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.కానిస్టేబుళ్లు బస్వరాజు, నర్సింలు, ప్రవీణ్, తదితరులున్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్యకి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య గారి ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య మరియు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నారాయ-ణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరు కావడం జరిగింది వారికి కూడా ఏసయ్య పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో మండల పలువురు నాయకులు పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన టిఎన్ జి వో సంఘం సభ్యులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ :సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారంకు విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా సమక్షంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం టిఎన్ జివో జిల్లా అధ్యక్షులు ఎం.డీ.జావీద్, కార్యదర్శి వి.రవి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించినారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో ఒక గంట పాటు గ్రంథాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకోవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు కుడా గ్రంథాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకటరెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్, వి.విజయ్ కుమార్, రవి కృష్ణ, పట్టణ అధ్యక్షులు వెంకటేశం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో వాచ్ఉమెన్ పోస్టు ఖాళీ

**- పదవతరగతి విద్యార్హత కలిగిన మహిళలు అర్హులు - అర్హత కలిగినవారు అప్లై చేసుకోవాలన్న - ఏం ఈ ఓ ప్రవీణ్ బాబు**



మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఈఓ ప్రవీణ్ బాబు మాట్లాడుతూ మోడల్ స్కూల్ హాస్టల్లో వాచ్ ఉమెన్ పోస్టుకు ఖాళీ ఏర్పడిందని ఎవరైనా ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పదో తరగతి విద్యార్హత కలిగిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నే 11 లోపు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.ఆసక్తిగల మహిళలు కాస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వాచ్ ఉమెన్ కు సాయంత్రం 05 గంటల నుండి ఉదయం 09 గంటల వరకు పని వేళలు ఉంటాయని వెల్లడించారు. వాచ్ ఉమెన్ గా పనిచేసే వారికి ప్రతినెల 8710/-రూపాయల గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని అన్నారు.

# ప్రమాదవశాత్తూ నీట మునిగి మహిళా మృతి

పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తూ కుంటలో మునిగి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఉప్పరి భవాని(36) కొన్నేళ్లుగా మండల పరిధిలోని లక్ష్మీనగర్ లో కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు.భవాని ఈ నెల 4న ఇంటి నుండి బయటకు వెళ్ళింది.గ్రామ శివారులో ఉన్న కొత్తకుంట వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందింది.తిరిగి ఇంటికి రాకపోయేసరికి భవాని అపుడపుడు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడే ఉండి మందులు తీసుకొని వచ్చేది.దీంతో ఆస్పత్రికి వెళ్ళిందేమో అనుకున్నారు.బుధవారం ఉదయం గ్రామ శివారులోనీ కొత్తకుంట వద్ద నీటిలో మహిళా మృతదేహం అటుగా వెళ్లిన వారికి కనిపించింది.వారు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.భవానిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతురాలి అన్న నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కుల గణన తోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి

**- స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొదటిసారి కుల గణన. :- భారత్ జోడు యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కుల గణన. - తెలంగాణ దేశానికి ఆదర్శంగా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి - సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మంత్రులు : కొండా సురేఖ, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి –దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ ,పర్యావరణ ,దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. బుధవారం ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే సంగారెడ్డి పట్టణం విద్యానగర్ కాలనీలో ని వార్డు నెంబర్ 31 లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో మంత్రి కొండా సురేఖ, ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ , కుల గణన కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. స్వతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం దేశంలో 1831లో కులగణన కార్యక్రమం నిర్వహించిందన్నారు. స్వతంత్రం వచ్చాక ఈ ప్రభుత్వం కొలగలనని చేపట్టలేదు అన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు , గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు . 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా నిలవాలని అన్నారు . 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు సంగారెడ్డి జిల్లాలో సుమారు నాలుగు లక్షల పైచిలుకు కుటుంబాలు కు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ను వివిధ కోట రూపంలో ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు రాష్ట్రంలో కులాలవారీగా జనాభా వారి ఆర్థిక రాజకీయ పరిస్థితులు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ సర్వేలో కులంతో పాటు ఉపకులం కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కుల గణన జరగకపోవడంతో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా రాజకీయపరంగా సామాజికపరంగా నష్టపోతున్నారని అన్నారు. కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన ఆర్థిక సామాజిక పరిస్థితుల ఆధారంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్నో రోజులుగా ప్రజలు కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సుమారు 55 అంశాలకు సంబంధించి సర్వే జరుపనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా ,మతాలవారీగా ,కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక ,స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకొని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాచారమంతా గోపంగా ఉంటుందన్నారు .సామాజిక లెక్క సరిగా ఉంటే ,మన హక్కులను మనమే పొందవచ్చని తెలిపారు . సెర్వే ద్వారా అన్నిసామజిక వర్గాలకు సమన్యాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకార మహొత్సవంలో

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా ఎన్నికైన అంజయ్య కి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్య మరియు వైద్యనికి మరియు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది మా నారాయణఖేడ్ నియోజకవర్గం కూడా కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల మీటింగ్ పెద్ద శంకరంపేట్ కి విచ్చేసినప్పుడు మేం అడగగానే గ్రంథాలయం కోసం రెండు కోట్లు నిధులను అక్కడికక్కడే మంజూరు చేయడం జరిగింది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు దిగంబర్ పాటిల్ యాదగిరి మాజీ జెడ్పిటిసి మున్నూర్ కిషన్ దిగంబర్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ మస్తాన్ బి.రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే : అదనపు కలెక్టర్ నగేష్

**చిల్పిచేడ్ మండలం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లాలో సమ-ర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే కొనసాగుతుందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం గ్రామంలో, క్షేత్ర స్థాయి-ంలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు అద నపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో



కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు.సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ ముసాదిక్, డి ఎల్ పి ఓ సాయిబాబా సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై బి ఆర్ ఎస్ ధర్నా

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



కొల్చారం మేజర్ న్యూస్ : ఈనెల తొమ్మిది న బి ర్ ఎస్ చేయబోయే ధర్నాలో పాల్గొనాలని బి ర్ ఎస్ నాయకులకు కార్యకర్తలకు వివరించారు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు ఈనెల 9న ప్రోగ్రాం కొల్చారం మండలంలో కరారు అయినదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న ఘనపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ తో పాటు కాంగ్రెస్ హయాంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ కొనుగోలు చేయక కాలయాపన చేస్తున్నారని సన్న రకం వరి ధాన్యానికి బోనస్ విషయమై ఇవేకాక అనేక రకాల సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారని రైతుల పక్షాన ఆనాడు కెసిఆర్ హయాంలో రైతులు అధైర్య పడలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భయం గుప్పెట్లో రైతులు ఉన్నారని రైతు సమస్యలపై రైతు ధర్నా కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందర స్థల పరిశీలన చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని ఇప్పటివరకు రైతులకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరగలేదని రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్ తదితర రైతుల సమస్యలపై ధర్నా కార్యక్రమం ఉన్నందున ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచేందుకు రైతుల స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అరిగి రమేష్ ,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కాశీనాథ్, చిట్యాల యాదయ్య, నాగూర్ మనోహర్, రవితేజ రెడ్డి, రాజు గౌడ్, నెల్లి రాజు, రవీందర్, వివిధ హెూదాలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలం చీమల్ పాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై శివాజీ మహారాజ్ కి పూలమాలవేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్ నాయకులు యాదవరావు బసవరాజ్ నారాయణ బసి రెడ్డి జ్ఞాన పాటిల్ హన్మరెడ్డి సంతోష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .

## ఇంటి వివరాల నమోదును పరిశీలించిన అదనపు కలెక్టర్



సిద్దిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ ఒక్క ఇల్లు కూడా వదల కుండా పగడ్బందీగా ఇండ్ల వివరాలను నమోదు చేసి ఆ ఇంటీకి స్టిక్కర్ వెయ్యాలని సూచించారు.అలాగే ఈ నెల 9వ తేదీ నుండి కుటుంబ సభ్యుల సామజిక,విద్యా,ఉపాధి,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ,కుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని గణన ఎన్యూమరేటర్లకు,సూపర్ వైజర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం,తహసీల్దార్ సలీమ్ మియా తదితరులు ఉన్నారు.